1993
నుండి
వెలువడుతున్నది
నెగ్గిక : కొంగాపి
(విజయ : వైశాఖము)
మే 2013

తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

● నుడి ● నాడు ● నెనరు

15 రూ.




తెలుగువారికి జ్ఞానపీఠం
దక్కించిన సా'మాన్యుడు'
రావూరి భరద్వాజ

తమిళనాడులో తెలుగు భాషోద్యమం : తెలుగు ఉగాది వెలుగులు

## చదువరులతో ఒకమాట....



**ఎస్.పి.వై.రెడ్డి,** బి.ఇ.,
**భారత పార్లమెంటు సభ్యులు**
**నంది సంస్థల అధినేత, నంద్యాల.**
**నడుస్తున్న చరిత్ర పోషకులు**

2011 భారతదేశ జనాభా లెక్కల్ని ఏప్రిల్ 30న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దాని ప్రకారం మనదేశ జనాభా 121 కోట్ల 5 లక్షల 69 వేల 573 మంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ జనాభా 8 కోట్ల 45 లక్షల 80 వేల 117 మంది. దేశం మొత్తం మీద గ్రామీణ జనాభాలో 73 శాతం మంది చదువుకున్నవారు. ఇది గ్రామీణ ప్రాంతంలో 67.8 శాతం కాగా, పట్టణ ప్రాంతాల్లో 84.1 శాతం. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చదువుకున్నవారి సంఖ్య 67 శాతం. మొత్తం దేశంలో మనది చివరి నుంచి 5వ స్థానం. అన్ని రాష్ట్రాల కంటె ఎక్కువగా 94 శాతం కేరళది. చదువుకున్న వారంటే అక్షరాలు గుర్తుపట్టడం నుంచి ఎంతవరకైనా పై చదువులు అందుకున్న వారి వరకూ. అంటే ఓ మాదిరిగా చదువుకున్న వారినే కనీసంగా తీసుకుంటే నిజమైన అక్షరాస్యులుగా ఓ యాభై శాతం మందినే అనుకోవచ్చునేమో. ప్రభుత్వం చేపడుతున్న అక్షరాస్యత పథకాల ఫలితాలను లెక్కలోకి తీసుకొంటే అంకెల గారడీయే ఎక్కువ. స్వాతంత్ర్యం వచ్చి 65 ఏళ్లు దాటినా మన పరిస్థితి ఇలా ఉంటే - ఎక్కడ మన విధానాలు మట్టిగరుస్తున్నాయో జాగ్రత్తగా చూసుకోవాలి గదా! పేదరికం, చదువులేనితనం, అనారోగ్యం జాతిజనులను అణచివేతకు, వినాశనానికి దారితీస్తున్నాయి. 2001 నుండి 2011 వరకు గడచిన పదేళ్లలో జనాభా పెరుగుదల 18 శాతం దాకా ఉంటే అక్షరాస్యత పెరుగుదల మాత్రం 8 శాతంగానే ఉంది. ఆకలి, అనారోగ్యం, అవిద్యలను పోగొట్టడంలో మనం ఎంతగా ఓడిపోతున్నామో ప్రభుత్వాలు, ప్రజాహిత సంస్థలు, మేధావులు గమనించాలి.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**



సాహిత్య రంగంలో ప్రతిష్ఠాత్మక పురస్కారం 'జ్ఞానపీఠం'. దాన్ని పొందడానికి ప్రతిభే అర్హత. రావూరి భరద్వాజ గారికి జ్ఞానపీఠం అందడం గొప్ప సంగతి. ఈ నిర్ణయం ఎన్నోవిధాలుగా తెలుగు సమాజానికి గౌరవం తెచ్చింది.

(పుటలు 13-20)

## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **తమిళనాడులో తెలుగు భాషోద్యమం** | | 2 |
| **చదువరుల మాట** | | 5 |
| **సంపాదక హృదయం** : పాం | | 7 |
| **తాజాసంగతులు** : ప్రభుత్వ ఉత్తర్వులు | | 9 |
| ప్రత్యేక వ్యాసం : భాష - ప్రజలు - ప్రభుత్వం | ఎ. రాములింగేశ్వరరావు | 13 |
| **ముఖాముఖం** : తెలుగువారికి జ్ఞానపీఠం దక్కించిన... | రజా హుస్సేన్ | 15 |
| **మరో జ్ఞానపీఠం** | ఆర్వీయస్ సుందరం | 20 |
| **కొక్కరకో... (కథ)** | కీ.శే. సి.ఎస్. అన్నాదురై | 21 |
| **రాజకీయరంగం** : నగదు బదిలీ పథకం నిరుపయోగాన్ని.. | చలసాని నరేంద్ర | 24 |
| **ఆంధ్ర ధాతుపాఠం / ఆంధ్ర ధాతుమాల** | వేదం పట్టాభిరామశాస్త్రి | 25 |
| **గిడుగు 150వ పుట్టినేడు(2012-13):** బహుముఖ ప్రతిభాశాలి | నడుపల్లి శ్రీరామరాజు | 29 |
| **నివాళి** : సి. ధర్మారావు గురించి... | | 31 |
| **స్పందన** : గోండీ భాషకు గోండీ లిపే సరైనది | | 33 |
| **స్పందన** : శ్రీకృష్ణదేవరాయలు | | 37 |
| **ఇరులదొడ్డి కతలు- 7** : డబూకరా డకలే డోలే.. | నంద్యాల నారాయణరెడ్డి | 41 |
| **పొరుగు తెలుగు** : కీ.శే. బంకుపల్లె మల్లయ్యశాస్త్రి | తుర్లపాటి రాజేశ్వరి | 46 |
| **నోలిలు (గ్రంథాలయం)** | | 49 |
| **సాహితీరంగ వార్తలు** | | 50 |
| **వారసత్వ సంపద** : | ఈమని శివనాగిరెడ్డి | 51 |


కవితలు: నా.వెం. **అశ్వత్థరెడ్డి(6)** సి. **నారాయణరెడ్డి(23)**,
సి. **భవానీదేవి (44)**, **కత్తి పద్మారావు(48)**

పకపకలు : సరసి, శేఖర్.

ముఖచిత్రం : **లావేటి త్రివేణి** — కథలకు బొమ్మలు : **దుర్గాబాయి**


సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**

**నడుస్తున్న చరిత్ర**, జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం, విజయవాడ-520004.
e-mail : ncharithra@gmail.com
దూరవాణి: (కార్యాలయం) 0866 - 2439466    సంపాదకుడు : 98480 16136


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలోనూ లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతున్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.

# ఆడంబరమూ, అస్పష్టతా

ప్రభుత్వం నుండి తెలుగు భాషోద్యమ సమాఖ్యకు అందిన లేఖల ప్రకారం, వరుసగా వెలువడుతున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం - ప్రపంచ తెలుగు మహాసభల్లో ప్రభుత్వం చేసిన వాగ్దానాల, తీర్మానాల అమలుకై కృషి ప్రారంభమయింది. ఇందుకు బాధ్యులైన అందరినీ, ముఖ్యంగా ముఖ్యమంత్రి, అధికార భాషా సంఘం అధ్యక్షుడు - ఇరువురినీ అభినందించాలి. ఈ సందర్భంగా కొన్ని సంగతుల్ని లోతుగా పరిశీలించాలి.

అన్నిటికంటె తొలి వాగ్దానమూ, తొలి తీర్మానంలో మొదటి భాగమూ ఐన 'తెలుగు భాషాసంస్కృతికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు' విషయంలో స్పష్టమైన నిర్ణయానికి రావడంలో ఎందుకో ప్రభుత్వం ఊగిసలాడుతున్నట్లున్నది. భాషోద్యమకారులు కోరుతున్నది తెలుగుకు ప్రత్యేక మంత్రిత్వశాఖ. ఆ శాఖను ఏ ఇతర శాఖతో పాటు - అది విద్యాశాఖగాని, సాంస్కృతిక శాఖగాని లేక ముఖ్యమంత్రి గారు నిర్ణయించే ప్రకారం ఏదైనా ఇతర శాఖతో పాటు ఒకే మంత్రి కింద ఉంచవచ్చు. అంతేగాని, సాంస్కృతిక శాఖలో దీన్నొక భాగంగా విలీనం చేసే ప్రయత్నం తగదు. తెలుగు భాషా సాంస్కృతిక మంత్రిత్వశాఖను ఒకటిగానే ఏర్పాటుచెయ్యడమంటే అది సమస్యలను అర్థంచేసుకోకపోవడమో, లేదా పరిష్కార మార్గాల నుంచి దూరం కావడమో అవుతుంది. సాంస్కృతిక వ్యవహారాలు (కల్చరల్ ఎఫైర్స్) పేర నడిచే వ్యవహారాలకూ పరిపాలన, విద్యారంగాల్లో తెలుగు అమలు - భాష అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలకూ ఎక్కడా పొంతనే కుదరదు. అధికార భాషాసంఘ అధ్యక్షునికి ఉన్న భాషోద్యమ నేపథ్యాన్ని బట్టి ఈ అంశంపై ఆయనకు తగినంత స్పష్టత ఉన్నదనే అందరం ఆశిస్తాము.

మంత్రిత్వశాఖతో పాటు ప్రాధికార మండలి ఏర్పాటు తప్పనిసరి. ఇప్పుడున్న అధికార భాషా సంఘం కేవలం అధికార భాషగా తెలుగును అమలుచెయ్యడం కోసం ప్రభుత్వానికి తగిన సలహా సంప్రదింపులకే పరిమితం. 1966లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ అధికార భాషాచట్టం ప్రకారం ఏర్పడిన అధికార భాషాసంఘానికి ఇన్నేళ్లయినా నియమనిబంధనలనే రూపొందించలేదు. అది కేవలం ముఖ్యమంత్రిగారి దయాదాక్షిణ్యాల మేరకే మనుగడ సాగిస్తున్నది. దాన్ని రద్దుచేసి, మనం కోరే ప్రాధికార మండలిని ఏర్పాటుచేస్తే అది నిపుణుల సారథ్యంలో అన్ని విషయాల్లోను తగిన అధికారాలతో వ్యవహరించగలుగుతుంది. మొత్తం రాష్ట్రంలో తెలుగుకు సంబంధించిన ప్రభుత్వ వ్యవస్థలన్నిటిని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రాధికార మండలి పర్యవేక్షణలోకి తేవాలి. భాషకు సంబంధించిన అన్ని వ్యవహారాలకూ ఇదొక నిపుణుల సంఘంగా సాధికారికంగా పనిచెయ్యాలి.

ప్రభుత్వ విధానాన్ని అమలుపరచేందుకు మంత్రిత్వశాఖ ఉంటుంది. అది ప్రభుత్వం తరఫున ప్రజలతో వ్యవహరిస్తుంది. దానికి కావలసిన సాంకేతిక, నిర్వహణా సంబంధమైన పనులన్నిటిని ప్రాధికార మండలి చేసిపెడుతుంది. దానికొక అధ్యక్షుడు, సంచాలకుడు, నిపుణులతో కూడిన సభ్యులూ ఉంటారు.

ఇంతటి స్పష్టమైన పాలనావ్యవస్థ(ప్రాధికార మండలితో కూడిన మంత్రిత్వశాఖ)ను ప్రభుత్వం ఏర్పాటుచేసుకొంటేనే ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన తెలుగు పునర్నిర్మాణ కార్యక్రమం సఫలమవుతుంది.

ప్రపంచ మహాసభల తర్వాత ప్రభుత్వం వెలువరించిన ముఖ్యమైన నిర్ణయాలు, ఉత్తర్వులు ఇవి :

1. సచివాలయ స్థాయిలో తెలుగును పూర్తిగా అమలులోకి తేవడం కోసం ఇంతకుముందున్న జి.ఒ. లన్నిటినీ ఉటంకిస్తూ యు.ఒ. నోటు నెం. 3895/అ.భా.3/2013 తేదీ : 26.02.2013. దీన్ని సచివాలయంలోని అన్ని శాఖాధిపతులకు పంపించారు. ఇదే విధమైన ఉత్తర్వును అందరు జిల్లా కలెక్టర్లకు జిల్లాల్లో తెలుగు పాలన గురించి పంపించారు. ఈ ఉత్తర్వును ఏప్రిల్ సంచికలో ప్రచురించాము.

2. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళా అకాడమీలను పునరుద్ధరిస్తామని మహాసభల్లో ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాన్ని అనుసరించి వాటికి ప్రాణం పోయాలని, అందుకవసరమైన తదుపరి చర్యల్ని తీసుకోవాలని సాంస్కృతిక శాఖ సంచాలకుని ఆదేశిస్తూ జి.ఒ.ఆర్.టి. సంఖ్య 262/10.04.2013ను ప్రభుత్వం విడుదల చేసింది.

3. ముఖ్యమంత్రి సభల్లో చేసిన వాగ్దానం ప్రకారం 2013ను తెలుగు భాషా సాంస్కృతిక వికాస సంవత్సరంగా ప్రకటిస్తూ జి.ఒ.ఆర్.టి. సంఖ్య 263/10.04.2013 ను ప్రభుత్వం విడుదల చేసింది. దానితోపాటు ఈ సంవత్సరం

## సంపాదకీయం

చేపట్టవలసిన విధి విధానాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను జతపరచింది.

ఈ రెండు జి.ఒ.ల పూర్తి పాఠాన్ని ఈ సంచికలో చదవండి.

ఇప్పటివరకూ అధికారికంగా వెలువడిన ఉత్తర్వులివే. వీటి ఆచరణకు ఆయువుపట్టు అయిన మంత్రిత్వశాఖ ఏర్పాటు గురించి ఏప్రిల్ 18న సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల సమావేశం జరిగిందనీ తుది నిర్ణయాలేమీ జరుగలేదనీ తెలుస్తున్నది.

ఇప్పటివరకు ప్రభుత్వం వెలువరించిన జి.ఒ.లను చూస్తే - తెలుగు భాషా సాంస్కృతిక మంత్రిత్వశాఖనే ఏర్పాటుచేసేట్లు అర్థమవుతున్నది. మహా అయితే ఇప్పుడు సాంస్కృతిక శాఖలో కలిసివున్న యువజనాభ్యుదయ, పర్యాటక అంశాల్ని దీన్నుంచి విడదీసి, వాటికి బదులుగా భాషను చేర్చి భాషా సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఏర్పాటు కావచ్చు. సమాఖ్య అధ్యక్షునికి సాంస్కృతిక శాఖ నుండి వచ్చిన ఉత్తరం సంఖ్య 837/సిఎ/2013 తేదీ : 24.01.2013లో "మీ డిమాండ్లలో 1,8 లు 'ప్రత్యేకంగా సాంస్కృతిక మంత్రిత్వశాఖ' ఏర్పాటు, మరియు అకాడమీల పునరుద్ధరణకు సంబంధించిన అంశాలకు సంబంధించిన ఫైళ్లు తయారవుతున్నాయి'' అని తెలిపిన దాన్లో సారాంశం ఇదేనేమో! ఇప్పుడందుతున్న సంకేతాలు దీన్నే ధృవపర్చుతున్నాయి.

ఇటీవలి కాలంలో పత్రికల్లో వచ్చిన వార్తలు, సభల్లో ప్రభుత్వ బాధ్యులు మాట్లాడిన దాన్నిబట్టి ఉర్దూ సంగతి కూడా పట్టించుకోవాలి గనుక - 'సెక్యులర్' దృష్టితో భాషను కూడా చూడాలి గనుక - 'తెలుగు' అనే అక్షరాలు మాయమై అది 'భాషా సాంస్కృతిక' మంత్రిత్వశాఖగా రూపుదాల్చి, చివరకు భాషా సంస్కృతుల మధ్య స్పష్టత అగమ్య గోచరమై 'రాజకీయ' అవసరాలను తీర్చగల ఒక మాయా సింహాసనంగా రూపుదాల్చబోతున్నదా అనే సందేహం బలపడుతున్నది. భాషా సంస్కృతుల వికాస సంవత్సరంలో చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళికలను లోతుగా పరిశీలిస్తే కనిపించేది ఇదే. 'తెలుగు భాషాపరమైన లక్ష్యాలు - ప్రణాళిక', 'తెలుగు సంస్కృతి వికాస సంవత్సరం - లక్ష్యం - ప్రణాళిక' అంటూ ఇచ్చిన అంశాలను పరిశీలిస్తే ఇది సుబోధకమవుతుంది. ఇది ఎన్నికలకు ముందు సంవత్సరం అన్న సంగతిని గుర్తుకుతెచ్చుకొంటే - ఇంకా పరిస్థితి తేటతెల్లం అవుతుంది.

మనం ముఖ్యంగా గమనించాల్సిన సంగతి మరొకటి ఉంది. 1 నుండి 10 వ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో తెలుగును తప్పనిసరి అంశంగా బోధిస్తామనే వాగ్దానాన్ని ఎక్కువగా ప్రచారం చేశారు. అందుకు ముఖ్యమంత్రి ఉత్తర్వు లిచ్చారనీ ఆ వెంటనే ప్రముఖులు కొందరు వెళ్లి వారిని అభినందించారనీ వార్తలు జనవరి, ఫిబ్రవరిలలో వచ్చాయి. కాని ఆ ఉత్తర్వు ఎన్నటికీ బయటపడలేదు. తీరా చూస్తే 'తెలుగు భాషాపరమైన లక్ష్యాలు'లో ఇందుకు సంబంధించి ఇచ్చినవి రెండే వాక్యాలు : "తెలుగు భాష తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు ఒక అంశంగా బోధించబడాలి (చర్య తీసుకోవలసినవారు : ప్రాథమిక - మాధ్యమిక విద్యాశాఖ). ఆయా జిల్లాల అధికారులతో చర్చించి జులై 2013 నాటికి తప్పనిసరిగా అన్ని మాధ్యమాలలో ఉన్న విద్యార్థులకు తెలుగు ఒక అంశంగా బోధిస్తున్నట్లు జిల్లాల వారీగా ప్రకటలు జారీ చేయాలి'' - ఇంతే. మరి, 2003లోనే వచ్చిన జి.ఒ.నెం. 86 ఏమైనట్లు? ఆ జి.ఒ. ఉన్నది అందుకే గదా, ఇప్పుడు కొత్తగా - స్పష్టంగా చేసిందేమిటి?

చేసిన వాగ్దానాన్ని ఇలా నీరు కార్చేస్తే, మరి ఇంటర్మీడియట్‌లో, డిగ్రీలో తెలుగును తప్పనిసరి చెయ్యడం సంగతేమిటి? సభలకు ముందురోజు వరకూ ప్రభుత్వ బాధ్యులు ఈ అంశాలపై చేసిన ప్రకటనలు ఏమైనాయి? ఈ వెనుకంజ వెనుక ఏ శక్తులు పనిచేసినట్లు?

ఇవన్నీ చూస్తే - మాటల్లో ఆడంబరమూ, చేతల్లో అస్పష్టతా కనిపిస్తున్నది. ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోందని కొందరు పెద్దలంటున్నారు. చిత్తశుద్ధికి లోటులేదుగాని, విషయ స్పష్టత లేకపోవడం, భాషాభివృద్ధికై చెయ్యవలసిన పనులపై, వ్యవస్థల నిర్మాణంపై, వినియోగంపై సరియైన అవగాహనకు రాలేకపోవడం వల్లే ఇదంతా అంటున్నారు మరికొంతమంది పెద్దలు. ఏదిఏమైనా ప్రపంచ మహాసభల నేపథ్యంలో, తెలుగు భాషోద్ధరణకు చేసిన వాగ్దానాల, తీర్మానాల అమలులో సరియైన చర్యలతో ముందుకు రాకపోతే - తెలుగు ప్రజలకు అన్యాయం చేసినట్లవుతుంది. వంచన చేసినట్లవుతుంది. ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వమే ముందుకువచ్చి తాము తలపెట్టిన చర్యలపై విస్తృత చర్చకు ఆహ్వానించడం, పెద్దల, ఉద్యమకారుల సలహాలు తీసుకోవడం మంచిది.

**30-04-2013**

సామల రమేష్‌బాబు

**ఏ రాష్ట్రంలో ఉన్నా ఏ దేశంలో ఉన్నా తెలుగువారంతా ఒక్కటే**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1778**

* * *

**Read other issues of Nadustunna Charitra @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Nadustunna+Charitra+Magazine&id=60**